# ఆంధ్రా మెస్

[కథ]

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

కాశీ హిందూ విశ్వవిద్యాలయంలో ఉండే హాస్టళ్ళలో వంటగదుల ఏర్పాటున్నది. పదిహేనుమంది, ఇరవయ్యేసి విద్యార్థులు కలిసి ఒకొక్క వంటగది తీసుకుని ఒక్కొక్క వంటవాణ్ణి పెట్టుకుని మెస్ చేసుకోవచ్చు. కొందరు కొందరు వంటవాళ్లు వాటిల్లోనే హోటళ్లుకూడా నడుపుతారు. మెస్ చేసుకోవటంలో తెలుగువాళ్లను ప్రత్యేకంగా మెచ్చుకోవలసివస్తుంది అని చెప్పాలి.

అనేకవిషయాల్లో తెలుగువాడు స్థితప్రజ్ఞుడు. వాణ్ణి ఇతరులు దోస్తున్నా, అవమానిస్తున్నా చలించడు. తనసాటి తెలుగువాళ్లగుట్టు తానే స్వయంగా తీసుకుపోయి హిందీవాళ్లకూ, బెంగాలీవాళ్లకూ, చివరకు బీహారీవాళ్లకూ, సింధీవాళ్లకూ కూడా చెబుతాడు. తనసంస్కారాన్నీ, సాహిత్యాన్నీ, సంగీతాన్నీ, కళల్నీ గురించి అందం ఎదటా విపరీతపు ప్రకటించి, వాళ్ల చేతకూడా వాటిమీద ఉమ్మేయిస్తాడు. కాని ఒక్క తిండివిషయంలో ఆంధ్రుడు కాస్తా బయటబడిపోతాడు. ఎండుమిరపకాయలు బాగా నూరించి "వగ్రగా" తయారుచేసిన పిడచకందిపచ్చడీ, గట్టిగా ఎనిపిన పప్పూ, బెల్లంవేసిన ధప్పళమూ కనిపించకపోతే తెలుగువాడికి తెగులుపుట్టుకొస్తుంది.

నేను కాశీకివెళ్లిన మొదటిసంవత్సరం ఒక నెలన్నా గడవక మునుపే సన్యాసిరాజూ, వీరభద్రరావూ, పయిడిబాబూ, సింహాచలమూ, గజపతిరావూ, గోపాలకృష్ణమూర్తీ కలిసి ఒక చిన్న మీటింగు చేసి ఫస్టుహోస్టల్ ఏ బీ, సీబ్లాకుల్లో ఒక తెలుగుమెస్ నడపాలని తీర్మానించారు. పచ్చిమిరపతొల్లి కలువేసి ఉడకబెట్టిన నీళ్లపప్పూ, బూడిదలో పొర్లించినరొట్టెలూ, రుచీపచీ లేకుండా బండమీదవేసిరాచిన పచ్చడీ, రక్తర్కారీ, కొవ్వువాసనకొట్టే నెయ్యీ, "మహారాజ"గాడు పెట్టే అయిదారు అన్నంమెతుకులూ తినలేక వాళ్లందరికీ కోపంవచ్చింది. కనీసం పదిహేను ఇరవైమంది అయినా ఉంటేగాని మెస్ సరిగా నడవదుగనక, వాళ్లు మిగిలినబ్లాకుల్లోనూ, రెండోహోస్టల్లోనూకూడా కాన్వాసింగు ప్రారంభించారు.

మిగిలినవాళ్లుకూడా ఆంధ్రా మెస్ లో చేరటం గురించి తీవ్రంగా ఆలోచించసాగారు. మెస్ లో చేరుటగురించి తీవ్రంగా ఆలోచించాలిసిన అవసరమేమిటని మీ అందరికీ సందేహం కలగొచ్చు. మీకు సాంఘికసంస్థలను గురించి ఏమీ తెలీదన్నమాట! ఈ ఆంధ్రా మెస్సే తీసుకోండి. ఇది స్థాపించాలని ప్రయత్నంచేసినవాళ్లు ముఖ్యంగా తూర్పుగోదావరి విశాఖపట్టణంజిల్లాలవాళ్లూ, సైన్సు సెక్షను వాళ్లూను. ఇందులో ఆర్టుకాలేజీవాళ్లూ, కృష్ణా గుంటూరు నెల్లూరుజిల్లాలవాళ్లూ చేరటం ఎట్లా? పైగా వీరభద్రరావు పద్దానికి తను మహానాయకుడల్లే వస్తాడు. అతనికి కుడిచెయ్యి సన్యాసిరాజు. వాళ్లిద్దరికీ కొంతమంది అనుచరులూను. మెస్ నడపటాని కెవడన్నా అప్రయోజకుడూ, నోట్లో నాలుకలేనివాడూ వస్తే ఇబ్బంది లేదుగాని, బొత్తిగా సమర్థుడూ, పలుకుబడిగలవాడూ వస్తే ఎట్లా!

ఇటువంటి కీలన్నీ ఎంచి, సుభోజ్యమైన తెలుగుతిండి తినటానికి ఎన్నికీళ్లన్నా భరించవచ్చునని తేల్చుకున్నవాళ్లే మరి కొంతమంది మెస్ లో చేరారు. ఈ మెస్ మొదలుపెట్టగానే చేరినవాళ్లల్లో నేను లేను. నేను సెకండుహోస్టలు ఆఖరుబ్లాకులోవాణ్ణి. కేవలం భోజనంకోసం రోజుకు రెండుసార్లు రెండుఫర్లాంగులు పోయి మళ్లీ వెనక్కురావటం నా జడతత్వానికి నచ్చలేదు. కాని అదివరకే మెస్ లోచేరిన కొందరు స్నేహితులు నన్ను బలవంతంచేసి అందులో చేర్పించారు.

ఆంధ్రా మెస్ యొక్క మొదటి లక్షణం ఏమిటంటే భోజనాలసమయంలో అక్కడ బయలుదేరే ధ్వని చుట్టుపక్కల ఒకమైలు దూరమైనా వినిపిస్తుంది. ఇంతకుపూర్వం నేను తిన్న హిందీ మెస్ లో నూటపదిహేనుమంది విద్యార్థులు భోంచేసేవారు కాని ఆంధ్రమెస్ చేసే చప్పుడులో అరవయ్యోవంతుకూడా చేసి ఎరగరు.

ఆంధ్రా మెస్ లో వంటచేసే గోపాల్ మహారాజు అదివరలో ఒక తెలుగు పెద్దమనిషికి కొంతకాలంపాటు వంట చేసిపెట్టాడనీ, తెలుగు పులుసూ, కూరలూ, పచ్చళ్లూ అద్భుతంగా చేస్తాడనీ అదివరకే విన్నాను. కాని, తీరాచూస్తే అంతప్రమాద మేమీ కనిపించలేదు. గోపాలమహారాజు వంటలోఉన్న ఆంధ్రత్వమల్లా ఏమిటంటే, ప్రతిదాన్లోనూ వెయ్యాలిసిన దానికి రెట్టింపుకారం వెయ్యటమూ, భోక్తలకు మొట్టమొదటనే రొట్టెలు చూపించటానికి బదులు ఇంత అన్నం మెతుకులు చూపించటమూనూ. వాడు చేసినది బీరకాయపచ్చడో, దోసకాయపచ్చడో, వంకాయపచ్చడో; పులుసో, పప్పుపులుసో, చారో వాడు చెబితేతప్ప తెలిసేది కాదు.

ఇక మెస్ మెంబర్లప్రవర్తన చూడబోతే, వాళ్లు జన్మలో ఎన్నడూ తిండిమొహం ఎరగని వాళ్లల్లే కనిపించేవాళ్లు.

"ఆహాహా! నీదుంపతెగా! గోపాల మహారాజా! బెండకాయపులుసెంత బాగా చేశావురా! నువు తెలుగుదేశంలో పుట్టాలిసినవాడివిరా!"

"ఏమండోయ్, సన్యాసిరాజుగారూ! మన మహారాజుగాడు తిరగమోతకూడా పెట్టాడండోయ్! చూశారా?"

"ఈ పుణ్యమంతా వీరభద్రరావుగారిదర్రా! మీ రెన్నైనా చెప్పండి. ఆయన కలుగజేసుకుంటే ఈ అడవిప్రదేశంలో శుభ్రమైనటువంటి తెలుగుభోజనం ఏర్పడుతోంది! ఏమండీ గోపాలకృష్ణమూర్తిగారూ!"

"అయ్యా, వీరభద్రరావుగారూ! కనీసం వారానికి రెండుదఫాలన్నా ఉల్లివేసి బంగాళాదుంపకూర చేయిద్దురూ! మీకు పుణ్యం ఉంటుందీ!" హిందీవాళ్లు రోజుకు రెండుసార్లు తినే బంగాళాదుంప!"

"అయ్యా! తొందరపడకండి! అన్నీ చేయిస్తాను. అందరికోరికలూ ఒక్కసారే అమరుతాయా మరీ? ఒక్కొక్కపూట ఒక్కొక్కరివంతూ! ఇదుగో మన కనకరాజుగారు ఉల్లిపాయ పప్పుచారు చేయించమని, పాపం, నాలుగు రోజుల్నించీ అడుగుతున్నారు. సాయంకాలం చేయిస్తున్నాను. అలాగే ప్రతిదీనూ!"

"ఏమండీ? అయితే ఊరగాయలకోసం రాస్తామన్నారే! అదేమయింది?"

"ఊరగాయలతోపాటు కొన్ని వడియాలూ అప్పడాలూకూడా తెప్పించుదురు బాబూ!"

"కంది సున్నండోయ్! గన్ పౌడర్!"

"ఆంధ్రమాతండోయ్! ఆంధ్రమాత—గోంగూరపచ్చడి! ఇర్ని పచ్చిమిరపళ్లూ, ఇంగువా వేసి—ఏదీ?"

ఇదీ వరస! ఈ చాపలబజారు అల్లరి ఒక్కపూట భరించటానికే నాకు దుర్భరమైతే, రోజూ భరించేవాళ్లెటువంటివాళ్లో నా కర్థం కాలేదు. నా మటుకు నా కాతిండి తెలుగుభోజనమల్లే కాదుగదా, ఏ భోజనమల్లేనూ లేదు.

ఇక మెస్ తాలూకు అధికారవర్గం. వీరభద్రరావు మెస్ మేనేజరని ఒకటి తెలుసుగాని, మిగిలిన అధికారవర్గం ఎవరో వాళ్లు మెస్ లో మామూలుకంటె అధికమైన అధికారం మెంబర్ల ఎందుకు చలాయిస్తున్నారో నా కెవరూ చెప్పినవాళ్లు లేకపోయినారు. ఈ బాపతువాళ్లు నలుగురైదుగురు కనిపించారు. నాబోటి మెంబర్లు మహారాజునుగాని, వాడి అసిస్టెంటునుగాని ఏం ప్రశ్న అడిగినా, వీళ్లు సమాధానం చెప్పేవాళ్లు. అసమాధానం చెప్పటంలో కూడా, అప్రశ్న వెయ్యటానికి మీకేమాత్రమూ అధికారం లేనట్టు సూచిస్తూ, "అది గుంటకాయ పులుసు లెండి!" అనేధోరణిలో చెప్పేవాళ్లు. మహారాజుతో ఎవరూ నేరుగా మాట్లాడటానికే అధికారం లేనట్టుండేది. ఒకసారి నేను మంచినీళ్లడిగితే నామాట నానోట్లో ఉండగానే, "మహారాజ్, బాబుకూ పానీ దేనా!" అని ఈ అధికారవర్గంలో వాడొకడు కేకపెట్టాడు. మహారాజు నా ఆజ్ఞ నేరుగా పాటిస్తే తన ప్రభావం తక్కువవుతుందనో, లేకమిగిలినమెంబర్లు ఈ అధికారవర్గంవారి అతిథులని సూచించటానికో!

ఇక కర్మంచాలక ఎవడన్నా మహారాజును కోప్పడ్డాడో వాడిమీద ఈ అధికారవర్గమంతా ఒక్కసారి విరుచుకుపడేది. నేను మెస్ లో చేరిన మూడోరోజునో, నాలుగోరోజునో ఇటువంటిగలాటా ఒకటి జరిగింది. ఆకాకిగోల గంటసేపటిదాకా తెగలేదు. అంతా అయిపోయిన తరవాత నేను సౌమ్యంగా ఒక అధికారవర్గసభ్యుడితో, "ఏమండీ, ఎవరన్నా మహారాజును కోప్పడితే ఏమిటిప్రమాదం?" అన్నాను.

"అయ్యో, వాడికి కోపం రాదుటండీ?" అన్నాడాయన.

"వచ్చి?"

"వచ్చి వాడు వెళ్లిపోతే మనపాట్లేంగాను!"

గోపాలమహారాజనేవాడు ఆంధ్రమెస్సును కనిపెట్టి ఉండబట్టే నిత్యమూ సూర్యుడుదయిస్తున్నాడని నా కర్థమయింది.

గోంగూరపచ్చడీ, కందిపొడీ, ఆవకాయా, నిమ్మకాయా, అప్పడాలూ, వడియాలూ — ఇన్నీ తెప్పించాలన్న పెద్దమనుష్యులు ఆఖరుకు మామిడికాయల ఆవకాయమాత్రం తెప్పించగలిగారు.

అది వచ్చింది లగాయతూ అందరూ ఆవకాయే వేయించుకోసాగారు. అది ఉప్పుకషాయం. అయినా గోపాలమహారాజు చేసే తెలుగు వంటకన్న మా ఆంధ్రసోదరులకు ఆ ఆవకాయే రుచ్యంగా కనిపించినట్టున్నది! అధికారవర్గం వారే అందరికన్న ముందు "మహారాజ్, అచార్ లావ్" అని కేకలు పెట్టటంవల్ల మిగిలినవాళ్లకూడా వరసగా నాలుగురోజులపాటు ప్రతిపూటా ఆవకాయదక్కింది. సహజంగా అయిదోనాటికల్లా ఆవకాయ రెండువంతులు తీసింది.

"ఇట్లా లాభం లేదండీ, వీరభద్రరావుగారూ, మనం నియామకంగా ఆదివారమూ, బుధవారమూ పచ్చడికిబదులు ఆవకాయ వాడితేగాని, నాలుగురోజులపాటు దక్కదు" అన్నారొకరు.

"ఎట్లాగైనా నాలుగురోజులే దక్కుతుంది. అది ఏ నాలుగురోజులైతే ఏం?" అన్నారింకొరు.

"ఆమాటని అంతా ఇవాళే అయిపోతే ఎట్లాగండీ?"

"ఎప్పుడో ఈ ఆవకాయతో చాలా గొప్ప అవసరం కలిగేట్టు చెబుతున్నారు. మన మెస్సుకు చుట్లాలొస్తారా, పెళ్లి అవుతుందా?"

మామూలుకొంపకూ, మెస్సుకూ ఉండేతేడా ఇంత సులభంగా చూపించిన ఆదౌర్భాగ్యుడిమీద అధికారవర్గంవారు విరుచుకుపడ్డారు.

అతను కొత్త గండ్రమనిషి.

"మీ తగాదా ఏమిటో నా కర్థంకాలేదు. ఆవకాయ ఎట్లావాడాలో ఎంతకాలంవాడాలో మీకే ఎట్లా తెలిసింది? మాఅందరికీ ఎందుకు తెలియలేదు?" అన్నాడతను.

"ఈ ముష్టిభాగ్యానికి జనరల్ బాడీ మీటింగు కాల్ ఫర్ చెయ్యాలిటండీ, దాందుంపతెగా?" అన్నాడొక సభ్యుడు.

"ఇది ముష్టిభాగ్య మని కొందరనుకుంటున్నట్టు లేదు. అందుకని అన్నాను. నామటుకు నేను ఆవకాయ అవతల పారెయ్యటానికి తీర్మానం చెయ్యమంటే తక్షణం చేస్తాను" అన్నాడు.

ఆమనిషి తెలుగువాళ్ల మెస్ లో ఉండదగినవాడు కాడు, పాపం.

ఆదివారంనాడు పొద్దునా, బుధవారంనాడు రాత్రీ భోక్తల కావకాయమహాప్రసాదం లభ్యమయేటట్టు ఏర్పాటు జరిగింది.

ఆపూటల ఆవకాయ కనపడగానే సభ్యులు నోటితో కరతాళధ్వనులు చేసేవాళ్లు—మూడు బ్లాకుల్లో జనం దద్దరిల్లేటట్టు!

"ఏమండోయ్, కనకరాజుగారూ! ఆవకాయ! ఊఁ! వెయ్యవోయ్, మహారాజా! అట్లా జంకుతాడేం?... పెద్దకేటు లేపాలివాళ. ఔర్ సాదం లావ్"!!

ఆంధ్రా మెస్ లో ఆవకాయ బ్రాందీతుల్యం!

క్రమంగా మెస్ లో ఒక అనధికారవర్గం కూడా ఏర్పడ్డది. వీళ్లు నలుగురైదుగురు. వీళ్లు మెస్ లో అపోజిషన్ పార్టీ. అధికారవర్గం వాళ్లనూ విమర్శించటమూ, వాళ్లు చేద్దామన్న దానికి వద్దనటమూ, బయట మెస్ అధికారవర్గం గురించి దుష్ప్రచారమూ. గోపాల్ మహారాజ్ చేత సన్యాసిరాజు రోజూ వొళ్లుపట్టించుకుంటున్నాడు! వీరభద్రరావు మెస్ లో ప్రతి ఆదివారం ఉదయమూ సుష్టుగా తలంటిపోసుకుంటున్నాడు! మెస్ నౌకరుచేత బజారునించి నలుగురైదుగురు మెంబర్లు అవీ ఇవీ తెప్పించుమని వాణ్ణి సొంతనౌకరల్లే వినియోగించుకుంటున్నారు! కొంతమంది సభ్యులు ఒకనాడు మెస్ లో ఉప్మాకాఫీ చేయించుకున్నారు!...

ఈ జాబితాకు అంతు లేదు.

గోపాలమహారాజు మెంబర్లను చాలా నీచంగా చూస్తున్నాడని స్పష్టమయింది. అధికారవర్గంవాళ్లుతప్ప ఎవరే ప్రశ్నవేసినా, వాడు సమాధానంకూడా చెప్పేవాడుకాదు; మెంబర్లను ఇష్టంవచ్చినచోట కూర్చోనిచ్చేవాడుకాడు. మంచి థాలీలు (అన్నంతినే పళ్లాలు) అధికారవర్గానికి వేరే అట్టేపెట్టి మిగిలినవాళ్లకు సొట్టలుపోయినవీ, రంగుమాసినవీ ఇచ్చేవాడు. మామూలు ఇటువంటి విషయాలు చూసీచూడనట్టు పోనిచ్చేవాళ్లుకూడా కారు!

ఇది ఇట్లా ఉండగా ఒకరోజున ఒకసభ్యుడు ఏమీ సయించక ఆవకాయ అడిగాడు. మహారాజు ఆవకాయ అయిపోయిందన్నాడు. ఎవరూ మాట్లాడలేదు, నేనూ మాట్లాడలేదు. ఆరోజు గడిచిపోయింది. బుధవారంనాడు రాత్రి మహారాజు ఆవకాయి తెచ్చి వడ్డించాడు. ఆసభ్యుడు ఆవకాయ చేతిలో వేయించుకుని మహారాజు మొహానికి వేసికొట్టి, "యేక్యాహై?" అన్నాడు.

అందరూ ఒక్కసారి మాట్లాడటం మొదలుపెట్టారు.

"ఈవెధవ నాతో ఆవకాయ అయిపోయిందని అంటే ఒక్కడూ మాట్లాడలేదు. నాతో వీ దబద్ధం ఆడటానికి నేను పసిపిల్ల వాణ్ణా?

(10 వ పేజీ చూడుడు)

ప్రశస్తమైనవి, నమ్మకమైనవి
ఆయుర్వేద ఔషధములు
ఎచట లభించును?
ఆర్ష రసాయనశాల, ముక్త్యాల.

## నా రాజీనామాకు కారణం

[శ్రీ ఎం. ఎస్. ఆణేగారికి ఈ 17 న యొటుమల్ జిల్లా సంఘంవారు ఆతిధ్యం ఇచ్చారు ఆసందర్భంలో ఆణేగారు ఇలా తెలిపారు.]

శత్రుదేశములవారి నోడించుటకొరకు భారతీయు లందరును యుద్ధప్రయత్నములలో మిత్రమండలికి మనఃపూర్వకముగ తోడ్పడక తప్పదు. అని నేను రాజప్రతినిధి కార్య సంఘములో చేరకమునుపుకూడా గట్టిగా నమ్ముచుంటిని. నే నిపుడుకూడా అటులనే నమ్ముచున్నాను.

### గొప్పసేవ చేయగలరు

రాజప్రతినిధి కార్యసంఘములో సభ్యులుగా నుండగలిగిన భారతీయులు దేశమునకు చాలా లాభకరమైన సేవచేయగలుగుదురు. ఈ సంఘములో భారతీయులకు నిర్ధారణమైన మెజారిటీ లభించుటయే మిక్కిలి ముఖ్యమైన అభివృద్ధి. దేశముయొక్క అభివృద్ధిని కోరువట్టి పక్షములవారిలో యింకను మిక్కిలి హెచ్చు మంది యీసంఘములో చేరియుండినచో దేశమున కత్యధికమైన లాభము కలిగియుండును. ఈసభ్యత మిక్కిలి గొప్పపదవి యనుట కెట్టిసంశయమును లేదు.

### మహాత్ముని వదలకపోవుటవల్లనే మేము రాజీనామాల నిచ్చితిమి

దేశమునకు సేవచేయుటకు మాకవకాశములు లేకపోవుటవలననే మేము రాజీనామాల నిచ్చితిమని యనుకొనుట గొప్ప పొరబాటు. గాంధి మహాత్ముడు నిరాహారదీక్షను పూనినపిమ్మట కూడా మహాత్ముని వదలకపోవుటవల్లనే మేము రాజీనామాల నిచ్చితిమి. దేశములో పెక్కు కోట్లమందికి మహాత్మునియందు గాఢతమమైన విశ్వాసము కలదు. మహాత్ముని వదలవలె నని మీ రందరుకూడా గోరుచుండి రని మే మెరుగుదుము. మహాత్ముడు చెరసాలలోనే మృతి నొందియుండినయెడల అతిదారుణమైన ఫలితము కలిగియుండెడి దనుట నిశ్చయము. అట్టిస్థితిలో రాజప్రతినిధి కార్యసంఘములో సభ్యులుగానున్న భారతీయులందరిమీదను ప్రజల కందరకును ప్రబలతమమైన క్రోధము కలిగియుండుట నిశ్చయము. దీనిని మించిన అనర్థకము మరియొకటి కూడా నున్నది. ఇండియా బ్రిటను దేశములకు మరల నెన్నటికినికూడా స్నేహభావము కలిగెడిది కాదు.

### ఇండియా బ్రిటను దేశములకు సమాధానము

యుద్ధము ముగియుటకు పూర్వమే యీ రెండు దేశములవారికిని సమాధానము కుదరవలెను. లేనిచో యుద్ధము ముగిసిన వెంటనే యైనను సమాధానము విధిగా కుదరవలెను. రెండు దేశములవారికిని కనిష్ఠపరిమాణముగల పరస్పర విశ్వాస గౌరవములైనను కలిగిననేగాని, మరల రాయబారములను జరుపుటకు వీలుకలుగదు. పరస్పరసద్భావము కలుగనిచో యిండియాలో సమగ్రముగా యుద్ధప్రయత్నములు జరుగుటకును, సమాధానము కుదురుటకునుకూడా వీలుండదు. గనుక, దీనిని గురించి మనదేశములో ప్రతివ్యక్తియును యిప్పటినుండియును శక్తివంచన లేకుండా పనిచేయుచునే యుండవలెను.

అవష్టంభనమును తొలగించుటకు మరల ప్రయత్నమును చేయవలె నని యిపుడు దేశీయులలో మిక్కిలి హెచ్చుమంది కోరుచున్నారు. నేనుకూడ నటులనే కోరుచున్నాను. ఇది నిజముగా అవష్టంభనము కానేకాదు. ఈ విషమస్థితిలో ప్రజాప్రతినిధులు పరిపాలనా బాధ్యతానిర్వహణంలో భాగస్వాములుగా నుండకపోవుట ఆత్మవినాశకమైన త్యాగమనియే నేను తలచుచున్నాను. దీనివలన ప్రభుత్వ పరిపాలనా యంత్ర మేమాత్రం శిథిలం కాలేదు. అవన్నియునుకూడా పూర్తిగా పనిచేయుచునే యున్నవి. కనుక ప్రజానాయకుల వైఖరి మారవలెను. అవష్టంభన తొలగుట అనగా ఆదే ఇండియా బ్రిటను దేశముల ప్రజలకు తాత్కాలికముగానైనను సమాధానము కలిగినయెడల ప్రభుత్వవిధానములో చాలా ముఖ్యమైన మార్పులు జరుగగలవు. అపుడు నిజముగా జాతీయమును, సమర్థమును అయిన ప్రజాప్రతినిధిప్రభుత్వ మేర్పడగలదు.

బ్రిటనుదొరతనమువా రిదివరకు చేసినసూచనలను యిండియాలో ప్రధాన రాజకీయపక్షములవా రామోదించి యుండలేదు. అంతమాత్రముతోనే భారతీయులు నిరాశచెంది చేతులు ముడుచుకొని కూర్చొనగూడదు. సమాధానము కుదురువరకును ప్రయత్నమును చేయుచునే యుండవలెను. అని బాధ్యతగల అధికసంఖ్యాకులైన నాయకులు గట్టిగా నమ్ముచున్నారు. దొరతనమునకును కాంగ్రెసు ముస్లింలీగు మొదలైన ప్రధానపక్షముల నాయకులకును సమాధానము కుదురుటకు మరలగట్టిప్రయత్నము జరుగవలెను.

సార్వజనికమైన సత్యాగ్రహమును ప్రారంభించుయెడల దౌర్జన్యము కలుగకతప్పదను విషయము ఇటీవల జరిగిన అల్లరులవలన కాంగ్రెసు కోర్కెల నంగీకరించనిచో నిట్టి యుద్యమమును ప్రారంభింపదలచినవా రందరికినికూడా బాగుగా విదితమై యుండుననియే నేను తలచుచున్నాను.

### బ్రిటనుదొరతనమువారి దృక్పథములో మార్పు

భారత ప్రభుత్వాధికారమును భారత జాతీయవాదులకు వశపరచినచో జపాను జర్మనీ యిటలీ దేశములను పూర్తిగా నోడించుటకు భారత [illegible]లందరును యుద్ధప్రయత్నములో మనఃపూర్వకముగాను, సంపూర్ణముగాను మిత్రమండలికి సహా[illegible] చేసెదరను గట్టినమ్మకమును మనము బ్రిటనుదొరతనమువారికి కలిగించగలిగినయెడల బ్రిటనుదొరతనమువారి దృక్పథములో సంతృప్తికరమైన మార్పు కలుగుననియే నేను నమ్ముచున్నాను. ఇపుడు మనమీద వారికి అవిశ్వాసమే మిక్కిలి హెచ్చుగా నున్నది. దేశములో జరుగుచున్న అల్లరులే దీనికి ముఖ్యకారణం. బ్రిటనుదొరతనమువారి కిట్టి నమ్మకమును కలిగించుటకీ రాయబారములను జరుపుటలో తమ సర్వశక్తులను పూర్తిగా వినియోగించుటకు మన ప్రధాననాయకులలో కొందరిపుడు కృతనిశ్చయులుగా నున్నారు. మీరందరును యీనాయకులకు సర్వవిధముల తోడ్పడి వీరిప్రయత్నము సఫల మగునట్లు చేయవలె నని నేను కోరుచున్నాను.

## ఆంధ్రా మెస్

(7 వ పేజీ తరువాయి)

‘ఇవాళ చెయ్యటానికి నా కధికారం లేదంటే నేను కొడతానా? ఈ ఆవకాయ కీ కుంకగార్డియనా? వాడు కావలిస్తే ప్రతి రోజూ వేసుకోవచ్చునుగాని, డబ్బిచ్చుకునే నేను ఒక్కపూట తప్పనిసరి అయి వేసుకోరాదా? ఈ మెస్‌లో మెంబర్లకు లేని అధికారం వంటవాడి కిచ్చిన పెద్ద లెవరు?” అని అతను నలుగుర్నీ అడిగాడు. అందరూ ఏదో అన్నారు గాని, అతనికి సమాధానం చెప్పినవా ళ్లెవరూ లేరు.

రామాయణంలో పిడకలవేట అన్నట్టు మరొకసభ్యుడు అపూటే నౌకరు తనను “తుమ్” అన్నందుకు ఎంగిలిచేత్తో లాగి చెంపకాయ కొట్టాడు. మహారాజు పాయిలన్నీ రభాటా అయిపోయినై. భోంచేసేవాళ్లకుకూడా కాస్తో కూస్తో బూజుంబంతి అయింది. దెబ్బతిన్న నౌకరు చెప్పకు “తుమ్” కంటె గౌరవవాచకం లేదని ఎవరికీ తెలీదు. అందరూ అవమానం పొందిన ఆంధ్రుడికే సానుభూతి చూపించారు.

నెలాఖరుదాకా పళ్లబిగువున మెస్‌లో భోంచేశాను. చుట్టుపక్కల మెస్సులవాళ్లు భోంచేసీ, భోంచెయ్యటానికి వెళుతూ మా మెస్సులోకి వింతగా చూస్తుంటే అదొక అనుభవంగా ఉండేది. బోనులో సింహాలు తమను చూడవచ్చే వాళ్లను గురించి ఏమనుకునేదీ ఊహించటానికి నాబోటి అభాగ్యులకు ఆంధ్రా మెస్ అపూర్వమైన అవకాశం ఇచ్చింది.

నెలాఖరుకు నా ఎకౌంటు ఇరవై రెండు రూపాయల అయిదణాల తొమ్మిదిపైస లయినట్టు తెలిసింది. ముందుగా ఇచ్చుకున్న ఇరవై రూపాయలూ పోగా మిగిలినది ఇచ్చుకుని, మరుసటినెలనించీ యథాప్రకారం నెలకు పదమూడు రూపాయలు మాత్రమే తీసుకునే బన్నీమహారాజు మెస్‌లో చేరాను. తరవాత ఆంధ్రా మెస్సు ఏమయిందీ తెలీదు. మిగిలిన ఆంధ్రోద్యమాల మాదిరిగానే అదికూడా రూపు మాసిపోయి ఉంటుంది.


## సిద్ధ మకరధ్వజముకూడా దీనితో సాటికిరాలేదు.

### “మహాశక్తిదాత”యొక్క అద్భుతశక్తి కాంగ్రెసుయొక్క సిఫార్సులు

“బాధపీడితులైనవారి కందరికి దీనిని సిఫార్సు చేయవలసినదిగా పాఠకులను కోరుచున్నాను.” —కాంగ్రెస్ డెల్హీ.

మరా:—యీక్రింది వ్యాసమునుగురించిగాని లేక దానిలో ప్రకటించిన యోగ్యతాపత్రములయొక్క సత్యాసత్యములగురించిగాని యెవరికైన సందేహమున్నయెడల వారు షహజహాన్‌పూరులోని మా ప్రధానకార్యస్థానమునకు విచ్చేసి అన్నివిషయములలోను సందేహనివృత్తి జేసుకొనవలెను. (పబ్లిషర్)

కొలదికాలముక్రింద “దేశ ఉపకారిక్,” యిటీవల, పండిట్ ఠాకూర్ దత్ శర్మ వైద్యభూషణునకు, భవాల్‌పూర్ నవాబుయొక్క మామగారగు ఖలీఫాహయత్ మొహమ్మద్ ఖాన్ గారికిని జరిగిన సంభాషణ ప్రకటించెను. ఒక ముసలిగొల్లవాడు క్వెల్లాతికొండలయందు వసించు మహాత్మ రత్నగిరి తనకు ప్రసాదించిన ఔషధమును పొరబాటున ఒకేసారి పుచ్చుకొనెననియు, దానిఫలితంగా అతడు మూడు వివాహములను చేసుకొనెననియు ఖాన్ గారు కర్మాజీతో చెప్పెనట. కర్మాజీ ఆ మహాత్ముని దర్శించినదరు అమోఘమగు ఔషధముయొక్క ప్రక్రియను తెల్పుకొనగల్గెను. మేముకూడ యీ ఔషధమును ఆ ప్రక్రియ ప్రకారమే తయారుచేసి నిరాశజెందిన వేలకొలది వ్యాధిగ్రస్థులకు వాడితిమి.

దానిని వాడిన వ్యాధిపీడితులు తమకు రెండుదినములలోనే సత్తువ, ఆరోగ్యము చేకూరినదని నిర్ధారణగా తెలియపర్చిరి. ఒక్కవారంలో వారి వర్చస్సుగులాబివర్ణముగా మారెను. మూడు వారములలో తత్వమంతయు మారిపోయెను, పూర్తిగా 40 రోజులు సేవించినతర్వాత పూర్తిగా ఆరోగ్యవంతులై తూకము హెచ్చి ఇంద్రియనష్టము, నపుంసకత్వము, పాలిపోవుట, ఆకలి లేకపోవుట, ఉబ్బసము, దగ్గు, కంటిపొర, రొమ్ము పడిశము, లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులు, అతిమూత్రమువగైరాలున్నూ స్త్రీల ల్యూకోరియా వ్యాధికిన్ని రామబాణంవలె పనిచేయును.

పి. ఆర్. జే. యస్. ఏ. ఎం. ఐ. యస్. యి. సూపరింటెండెంటు, పెరియార్‌డాం జాన్‌విల్లా (మద్రాసు) మహాశక్తిదా హాత వాడుటవల్ల నాటుమందులలో తనకుగల అపనమ్మకము పోయినదనియు, కే. ఐ. కుమారన్, నోవాస్కొటియా (మలయా) తూకములో 12 పౌ॥లు హెచ్చెననియు తెలిపియున్నారు. రంగూన్‌లోని కే. కే. దత్తగారు చిరకాల మూలవ్యాధినుండి విముక్తిజెంది 8 పౌ॥ల తూకము హెచ్చెను. భోపాల్ రాబతు బాల్మకండ్ యీ ఔషధము మరణించుచున్న యొకని ప్రాణమును కాపాడెనని తెలిపెను. గౌతవయందలి డా॥ రామేశ్వర్ దయాల్ వైద్యగారు తను యీ ఔషధమును 880 మందికి జయప్రదముగా వాడినట్లు తెలిపియున్నారు. బరేలి యందలి ఆర్. యస్. గారు తనకు అతిమూత్రవ్యాధి నిమ్మళించినదనియు, ఆఫ్రికాలోని ఆర్. యస్. నందన్ గారు ప్రపంచమున దీనితో సమానమైన ఔషధము లేదనియు వ్రాసిరి.

పైవారుగాక, కాశ్మీర్ రెవెన్యు గవర్నరు కే. బి. సి. హెచ్. కుషిమహమ్మద్ రాజా బహదూర్ ఆఫ్ కాలింపూరి స్టేట్, శెక్రటరి ఆఫ్ రాజపురం పలాం ఆఫ్ సిలోన్. మైసూరు స్టేటులోని యం. కృష్ణస్వామి, గుంటూరుజిల్లాకోర్టు కే. గోపాలకృష్ణ దూలాలోని డాక్టర్ అబినాష్ చంద్రచక్రవర్తి, బారిసాల్, నలినీకాంత, ఆయుర్వేదాచార్య, లేడీ డాక్టరు సుశీల, ఢక్కాలోని సుందరీ దేవి, మహాశక్తిదాతను వేనోళ్ళపొగడియున్నారు. దానిపేరు ప్రక్రియ మాపేరుతో ఇండియా గవర్నమెంటువద్ద రిజిష్టరు కాబడియున్నది.

మహాశక్తిదాత 40 దినములు సేవింపవలసినదని మేము అందరికి శిఫార్సు చేయుచున్నాము.

అది తయారుచేయు విధము:— 20 తు॥ స్వచ్ఛమైన ఉక్కుపొడి, 1 తు. స్వచ్ఛమైన తెల్లసాళి, 1½ మాష. ఎత్తుభీమసేని కర్పూరము కల్పినూరి ఘృతకుమారి రసంలో కల్పి 6 కేర్ల పిడకలతో పుటము వెయ్యవలెను. దానిని ఒక తులం పారతాళపర్ని, 1½ మాష. భీమసేని కర్పూరముతో కల్పి మరల పైవలెనే పుటము వేయవలెను. మూడవసారి ఒకతులం శుద్ధిచేసిన పాదరసము 1½ మాష.భీమసేని కర్పూరముచేర్చియు నాల్గవసారి ఒక తు॥ స్వచ్ఛమైన గంధకామ్లసారం 1½ మాష. భీమసేని కర్పూరముచేర్చి పుటము వేయవలెను. మరల పైనాల్గువిధములు తిరిగి నాల్గేసిసార్లు పుటము వేయవలెను. అనగా మందును మొత్తము 16 సార్లు పుటము పెట్టవలెను. ఈ రీతిగా తయారుచేసిన దానికి సమతూకములో ఎండబెట్టిన “ఇంద్రబాధు” చేర్చి, దీనినంతయు ఇనుపపెనముమీద కాల్చవలెను. “ఇంద్రబాధు” మసిని తీసివేయవలెను. మందును మెత్తగానూరి దీనినొకకుండలోపెట్టి భూమిలో లోతుగా పాతిపెట్టి నాల్గుమాసము లుంచిన వెనుక తీయవలెను. అప్పుడు మందు ఉపయోగమునకు సిద్ధముగా నుండును. మందు బాగా ఎర్రగానుండును. ఉదయం ½ రతి, సాయంత్రం ½ రతి చొప్పున ఔషధము రోగమునకు తగిన రీతిగా 40 దినములు సేవింపవలెను. ఇతర వివరములు తెలియగోరువారు రు 0-1-8 పోస్టు బిళ్లలు పంపుడు. ఈఔషధమును మీరు స్వయముగా తయారుచేసికొనజాలనిచో దిగువఅడ్రసుకువ్రాసి తెప్పించుకొనవచ్చును. 80 మాత్రలు (40 రోజులకు) రు 6-12-0 (ప్యాకింగు పోస్టేజి చేర్చి). విదేశములనుండి తెప్పించుకొనువారు ఆర్డరుతోపాటు 12 షిల్లింగులు మనియార్డరుద్వారాగాని, లేక పోస్టల్ ఆర్డరుద్వారాగాని పంపవలెను.

The Manager,
Shyam Chakra Karyalaya (Regd).
No. 416, Cawnpore (U. P.)
our Branches: H O. Shahjahanpore,
1. Sirki Mohal, Cawnpore
2. Khari Baoli Delhi
3. Dashaswamedh Road, Benares.

పై నగరములలోనివారు ఆయా బ్రాంచిలందు మందును కొనవచ్చును.

జాబులు యింగ్లీషులో వ్రాయుడు.